క్లుప్తంగా

గంగమ్మ ఆలయంలో చోరీ

తనకల్లు: స్థానిక చిన్నచెరువు వద్ద వెలసిన గంగమ్మ ఆలయంలో సోమవారం చోరీ జరిగింది. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఆలయ తలుపులను పగలగొట్టి లోనికి ప్రవేశించారు. గుడిలో ఉన్న బీరువాను తెరిచి అందులోని అమ్మవారి చీరలు, నగలను దొంగిలించారు. హుండీని ధ్వంసం చేసి అందులో భక్తులు సమర్పించిన కానుకలను తీసుకెళ్లారు. తెల్లవారుజామున ఆలయం తలుపులు తెరవడానికి వచ్చిన పూజారి గుడిలో దొంగతనం జరిగినట్లు గుర్తించి గ్రామస్తులకు సమాచారం అందజేశాడు. ఈ విషయంపై ఎస్ఐ రాంభూపాల్‌ను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

11న బడ్జెట్ సమావేశం

ధర్మవరం: ధర్మవరం మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 11వతేదిన ఉదయం 10గంటలకు 2023–24 ప్రత్యేక బడ్జెట్‌పై సమావేశాన్ని నిర్వహించనున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ లింగం నిర్మల, కమిషనర్ మల్లికార్జునలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది తప్పక హాజరుకావాలని సూచించారు.

నేడు బాలసముద్రంలో గడప గడపకూ..

తనకల్లు: బాలసముద్రం గ్రామ పంచాయతీలోని మారప్పగారిపల్లి, బాలసముద్రం, గోవిందువారిపల్లి గ్రామాలలో మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7:30 గంటలకు మారప్పగారిపల్లిలో ప్రారంభమయ్యే కార్యక్రమానికి అధికారులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పేర్కొన్నారు.

నేడు వాహనాల వేలం

తాడిమర్రి: వివిధ మద్యం కేసుల్లో పట్టుబడిన వాహనాలను మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎస్ఐ డి.లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు టీవీఎస్ ఎక్సెల్‌లు, రెండు బైకులకు ఉదయం 10 గంటలకు వేలం ప్రారంభిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్‌కార్డు జిరాక్సు తీసుకుని, రూ.1,000 డిపాజిట్ చేసి, వేలం పాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

కేసుల పరిష్కారానికి సహకరించండి

ధర్మవరం అర్బన్: జాతీయ మెగా లోక్ అదాలత్‌లో రాజీకి అనువైన కేసులను పరిష్కరించేందుకు సహకరించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శివపార్వతి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయిలు తెలిపారు. స్థానిక కోర్టులో సోమవారం పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. జడ్జిలు మాట్లాడుతూ ఫిబ్రవరి 11న రెండో శనివారం జాతీయ మెగా లోక్‌అదాలత్ నిర్వహిస్తామని తెలిపారు. పోలీసు అధికారులు సహకరించి ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.

కొత్త కాలనీలో బోరు.. పుష్కలంగా నీరు

గాండ్లపెంట: మండల కేంద్రంలోని ఆంజనేయులుశెట్టి కాలనీలో కొత్తగా ఇల్లు నిర్మించుకున్న కాలనీ వాసులు మంచినీటికి ఇబ్బందులు పడకూడదని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి మంచినీటి బోరును మంజూరు చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం కాలనీలో బోరు వేయగా, 400 అడుగుల్లోనే 2 నుంచి 3 ఇంచుల నీరు పడ్డాయి. దీంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. తూపల్లి రోడ్డులో ఉన్న ఇళ్లకు సైతం పైపులైన్ వేయించి ప్రతి ఇంటికీ నీరు అదే విధంగా చర్యలు చేపట్టారు. కొత్త బోరు, మోటరు, పైపులైన్ కోసం రూ.2.50 లక్షలు ఎంపీపీ నిధులతో వేయిస్తుండడంపై గ్రామస్తులు సంతోషం వెలిబుచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రహంతుల్లా, ఎంపీపీ తాతం జగన్మోహన్, ఎంపీటీసీ పామిడి ఖమర్‌జహాన్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జడ్పీటీసీ భాస్కరరెడ్డి, నాయకులు రవీంద్రారెడ్డి, ఇక్బాల్, నరసింహాగౌడ్, సికిందర్, నరసింహులు,హుస్సేన్‌పీరా, ప్రభాకరరెడ్డి, మైను పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

ధర్మవరం రూరల్: మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో సోమవారం కిమ్స్‌సవేరా ఆసుపత్రి, కంపాషన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సవేరా ఆసుపత్రి వైద్య సిబ్బంది 200 మంది దాకా ప్రజలకు జీఆర్‌బీఎస్, బీపీ, ఈసీజీ తదితర పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబయ్య, రమణారెడ్డి, పార్థారెడ్డి, చారిటబుల్ ట్రస్టు మేనేజర్ రాజ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

రామగిరి: మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సోమవారం సీజ్ చేశారు. ఎస్ఐ జనార్దననాయుడు తెలిపిన వివరాల మేరకు.. పేరూరు సమీపంలోని పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను మూడు ట్రాక్టర్లతో తరలిస్తున్నట్లు పక్కా సమాచారంతో దాడి చేసి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్ల వాహనాల యజమానులు చెన్నకేశవులు, అమీర్, మణిలతో పాటు డ్రైవర్లపై కూడా కేసులు నమోదు చేశామన్నారు.

ప్రజా సంకల్పయాత్ర చరిత్రాత్మకం



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి



ధర్మవరంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న మున్సిపల్ వైస్ చైర్మన్‌లు, నాయకులు

• ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తలుపుల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్ర చరిత్రాత్మకమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ రఫినాయక్, మాజీ సర్పంచ్ పయాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం గంజివారిపల్లి, బోయపల్లి, గుర్రంగుండ్లపల్లి, శింగనపల్లిలో పార్టీ సీనియర్ నాయకులు గిరిధర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, వివేకానందరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు పథకాల అమలు తీరుపై సంతోషం వ్యక్తం చేశారు. పలువురు విద్యుత్ పోళ్లు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు వేయించాలని, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని, పింఛన్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఆయన సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నరసింహారెడ్డి, సుదాకర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పయాజ్ అహమ్మద్, సర్పంచ్‌లు మల్లికార్జున, సుగుణమ్మ, వెంకటనారాయణ, సుదర్శన్‌రెడ్డి, షేక్షావలి, రాజారెడ్డి, సాయిరెడ్డి, తదితరులున్నారు.

ఘనంగా 'సంకల్ప' సంబరాలు

ధర్మవరం: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2017లో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజాసంకల్పయాత్రకు సోమవారంతో నాలుగేళ్లు పూర్తయిందని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజులు తెలిపారు. పట్టణంలోని పీఆర్‌టీ సర్కిల్‌లో సోమవారం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ప్రజల కష్టాలను తెలుసుకుని ముఖ్యమంత్రి అయ్యాక నవరత్నాలు పథకాలు ప్రవేశపెట్టి ప్రతి నిరుపేదలకు పథకాలు ఇంటికి చేరేలా చేసిన గొప్ప ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డుల ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదిగుబ్బలో..

ముదిగుబ్బ: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యలయంలో సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడలో...

నల్లమాడ: నల్లమాడలో వైఎస్సార్ సీపీ నాయకులు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సోదరుడు, వైఎస్సార్ సీపీ నేత దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి 3,600 పైగా కిలోమీటర్లు పాదయాత్ర చేయడం చారిత్రాత్మకమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పారకల రామాంజనేయులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టీడీ కేశవరెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పారకల రమణ, ఎస్టీ సెల్ హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు కుళ్లాయినాయక్, నల్లమాడ పట్టణ కన్వీనర్ కదిరిసాని వేణుగోపాల్ గౌడ్, సీనియర్ నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, సర్పంచ్‌లు రజనీకాంత్‌రెడ్డి, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



పుట్టపర్తి టౌన్: బ్రాహ్మణపల్లి వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నాయకుల సంబరాలు

బుక్కపట్నంలో..

పుట్టపర్తి: బుక్కపట్నంలో వైఎస్సార్‌సీపీ నేతలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కట్ చేసి పంచిపెట్టారు. మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి సిద్దరాంపురం కేశప్ప, జిల్లా యూత్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, సొసైటీ అధ్యక్షుడు రామలింగారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కొత్తకోట కేశప్ప, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర ఆదర్శం

అమడగూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్పయాత్ర ఆదర్శంగా మారిందని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. పాదయాత్రకు నాలుగేళ్లు పూర్తి అయిన సందర్భంగా అమడగూరు బస్టాండులో ఉన్న వైఎస్సార్ విగ్రహం ఎదుట నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేరుతో క్యాలెండర్లను విడుదల చేశారు. చినగానిపల్లి గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, టౌన్ కన్వీనర్ సుధాకర్‌రాజు, మాజీ కన్వీనర్ శేషూరెడ్డి, రాష్ట్ర బట్రాజుల సంఘం డైరెక్టర్ మధుసూదన్‌రాజు, సొసైటీ అధ్యక్షుడు సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు షబ్బీర్, సురేంద్రరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ పెద్దప్పయ్య, నాయకులు లోకేష్‌రెడ్డి, అమరనాథరెడ్డి, నవీన్, దొడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి వైఎస్ జగన్

పుట్టపర్తి టౌన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల మనిషి అని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బ్రాహ్మణపల్లిలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, సహకారసంఘం అధ్యక్షులు రుషీకేశవరెడ్డి, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు చెరువుభాస్కర్‌రెడ్డి, సాయిగీత, సూర్యాగౌడ్, పవన్‌కుమార్, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, సోముశేఖర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సుదీర్‌రెడ్డి, కవిత, కడపరాజా, తదితరులు పాల్గొన్నారు.

జనం గుండెల్లో జగనన్న

ఓడీ చెరువు: ప్రజా సంకల్ప యాత్ర ద్వారా జగనన్న ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని కొండకమర్లలో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు నిషార్ అహమ్మద్, సర్పంచు శ్రావణి, జగన్‌మోహన్‌చౌదరి, అగ్రి అడ్వైజరీ బోర్డు అధ్యక్షులు లక్ష్మిరెడ్డి నాయకులు వెంకటనారాయణ, మధుసూదనరెడ్డి, దుర్గాప్రసాద్‌నాయక్, కేశవ, జగన్నాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కొత్తచెరువులో..

కొత్తచెరువు: స్థానిక నాలుగురోడ్ల కూడలిలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో వైఎస్ జగన్ వెంట నడిచిన వాల్మీకి శంకర్‌ను పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, మటన్ శంకర్, సింగిల్ విండో అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి, నాగభూషణ, నాగరాజు, టౌన్ కన్వీనర్ భాస్కర్, ఎంపిటిసి సాంబశివారెడ్డి, నాయకులు అంగడిసోమశేఖర్ రెడ్డి, వడ్డె రామచంద్ర, బోయ యల్లప్ప, సంజీవరెడ్డి, అయ్యూబ్, షాన్‌షేట్, పేయింటర్ కేశవ, సుబ్బారావు, గిరి, రఫీ, జాకీర్, వెంకటరాముడు, వడ్డె శీన, బాబు, పాపన్న, అశోక్, మధు, చంద్రా యుడు, ఫణికుమార్, నరసింహారెడ్డి, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.



కొత్తచెరువులో నాయకుల సంబరాలు

అధికారుల తీరు మారాలి

• 'ఓడీసీ' సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి

ఓడీ చెరువు: అధికారులు తీరు మార్చుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల శాఖ (ఆరోగ్య, వ్యవసాయ, ఉద్యానశాఖ, హార్టీకల్చర్) అధికారుల స్థానంలో కిందిస్థాయి సిబ్బంది హాజరుపై సభ ప్రారంభంలోనే ఎంపీపీ, జెడ్పీటీసీ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాస్పత్రి డాక్టర్ హాజరు కాకపోవడంతో జెడ్పీటీసీ కిందిస్థాయి సిబ్బందిని ప్రశ్నించారు. పాడిరైతుకు భరోసా కల్పించాల్సిన పశువైద్య సిబ్బంది రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు సూచించారు. రైతులకు చిన్న సమస్య తలెత్తినా ట్రాన్స్‌కో సిబ్బంది సరిగా స్పందించడం లేదని ఏఈ రామసురారెడ్డికి తెలిపారు. సమస్యలపై అలసత్వం తగదని, అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ, ఎంపీడీఓ పోలప్ప, తహసీల్దార్ శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సర్పంచులు తొట్లి రంగారెడ్డి, వెంకటరమణ, శివశంకర్‌రెడ్డి, జగన్‌మోహన్‌చౌదరి, ఎంపీటీసీలు గంగులప్ప, రమణ, ప్రకాష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఘన సన్మానం

వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డిని నల్లమాడ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండల సర్వసభ్య సమావేశంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఫర్వీన్‌బాను, జెడ్పీటీసీ కుర్లి దామోదర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులున్నారు.


నేటి నుంచి అన్నదానం



అన్నదాన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కోటి సూర్యప్రకాష్‌బాబు

బత్తలపల్లి: స్థానిక లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఆలయ ధర్మకర్త, ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పీటీసీ కోటి సుధ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఓంకారేశ్వరునికి ప్రత్యేక పూజలను ప్రధాన అర్చకుడు కేశవస్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 41 రోజులు పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివదీక్షాస్వాములు సహకారం అందించాలని కోరారు.కార్యక్రమంలో యోగానందాచారీ, బిల్లే సూరీ, కోటి అంజి తదితరులున్నారు.

వైఎస్సార్ సీపీ నల్లమాడ కన్వీనర్‌గా కుళ్లాయినాయక్



నల్లమాడ: వైఎస్సార్ సీపీ నల్లమాడ మండల కమిటీ కన్వీనర్‌గా దుంగావత్ కుళ్లాయినాయక్ నియమితులయ్యారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు 28 మంది సభ్యులతో కూడిన మండల కమిటీని సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం విడుదల చేసింది. మండల కన్వీనర్‌గా ఎస్టీ సామాజికవర్గానికి చెందిన కుళ్లాయినాయక్‌తో పాటు ఉపాధ్యక్షులుగా ఎం.నరసింహమూర్తి, ఎస్.అరవిందరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా జీ.నారాయణస్వామి, కే.నాగప్ప, ఎన్.బాబావలీ, కోశాధికారిగా వై.మోహన్‌రెడ్డి, కార్యదర్శులుగా కే.సుధాకర్, కే.రవీంద్ర, కే.హరికృష్ణ, డీ.అశోక్‌కుమార్, ఆదినారాయణ, కార్యవర్గ సభ్యులుగా డీ.సుబ్బలక్ష్మి, ఏ.దాసప్ప, టీ.రామమోహన్, బీ.శ్రీనివాసరెడ్డి, కే.రామలింగప్ప, రామాంజనేయులు, ఎస్.కాశీం, ఆర్.గేమేనాయక్, జేపీ నరసింహులు, గోపాల్‌రెడ్డి, పీ.రమణమ్మ, బాలాజీనాయక్, రామునాయక్, కే.అంజనమ్మ, ఓబులేసు, వీ.ఉత్తమ్మలకు చోటు కల్పించారు.

క్రమశిక్షణతో చదివితేనే ఉజ్వల భవిత

ధర్మవరం అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితేనే ఉజ్వల భవిత ఉంటుందని ఎంఈఓ సుధాకర్‌నాయక్, రూరల్ ఎస్ఐ ప్రదీప్‌కుమార్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన పదో తరగతి మోడల్ టెస్ట్ పుస్తకాలను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధర్‌నాయుడు, యూటీఎఫ్ నాయకులు ఆదిరెడ్డి, జనార్ధన్, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నిరుపేదకూ ఇల్లు

కొత్తచెరువు: నిరుపేదలకు స్థలంతో పాటు ఇళ్లు మంజూరు చేయడమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక హౌసింగ్ కార్యాలయం వద్ద 410 నూతన గృహాలకు సిమెంట్‌ను పంపిణీ చేశారు. తహసీల్దార్ రామాంజినేయులు రెడ్డి, ఎంపీడీఓ సిద్ధారెడ్డి చేతుల మీదుగా 1,010 బస్తాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

తనకల్లు: సీజీ ప్రాజెక్టు వద్ద ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థినులకు సోమవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. రూ. 42 వేల విలువైన మెటీరియల్‌ను విద్యార్థినులకు అందజేయడానికి సహకరించిన కదిరి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల వసతిగృహం సంక్షేమ అధికారి యశోదమ్మను అభినందించారు. కదిరి జెడ్పీటీసీ రాధాబాయి, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల గురుకుల పాఠశాలల కన్వీనర్ మురళీ శ్రీనివాస్, ప్రిన్సిపాళ్లు హర్జేనాయక్, విజయ్‌కుమార్, సర్పంచ్ చలపతినాయక్, హెచ్‌ఎం వెంకటేశ్వరనాయుడు, బంజారా నాయకులు కృష్ణానాయక్ తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

బాలుర వసతి గృహం తనిఖీ

నల్లచెరువు: స్థానిక బాలుర వసతి గృహాన్ని ఎంపీపీ రమణారెడ్డి సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందజేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీ నారాయణస్వామి, వార్డెన్లు లక్ష్మీనారాయణ, గోవింద్‌రెడ్డి తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తాడిమర్రి: సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని తహసీల్దార్ నాగరాజు ఆదేశించారు. సోమవారం ఆయన స్థానిక కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం, సచివాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలన్నారు. ప్రతి అర్జీని నమోదు చేసి, తహసీల్దార్ కార్యాలయానికి పంపాలన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చెన్నేకొత్తపల్లి: ఓబుళంపల్లిలో ఆల్ట్రావిజన్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ సభ్యుడు గోవిందరెడ్డి, సర్పంచ్ చెన్నారెడ్డి పర్యవేక్షణలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. దాదాపు 200 మంది హాజరు కాగా వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి 20 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

ధర్మవరం అర్బన్: ప్రతి విద్యార్థి స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని యోగా అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల సోమేశ్వర్‌రెడ్డి తెలిపారు. వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వివేకానంద జీవిత చరిత్ర, వివేకానందుడు చికాగోలో జరిగిన ఉపన్యాసంపై ధర్మవరం యోగ అసోసియేషన్, వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెమెంటోలు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, యోగా అసోసియేషన్ ఆర్గనైజర్ నరసింహులు, రామన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ కమిటీ ఎంపిక

ధర్మవరం అర్బన్: ఏఐఎస్ఎఫ్ నూతన పట్టణ కమిటీని ఎంపిక చేసినట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సకల రాజా తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సోమవారం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ పట్టణ అధ్యక్షుడుగా రవి, కార్యదర్శిగా శంకర్, సహాయ కార్యదర్శిగా సుబహాన్, ఉపాధ్యక్షుడుగా సూరితోపాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేశారు.

'స్పందన'పై నిర్లక్ష్యం వద్దు

బత్తలపల్లి: స్పందనలో ప్రజల నుంచి అందే అర్జీలను నిర్లక్ష్యం చేయవద్దని తహసీల్దార్ యుగేశ్వరిదేవి పేర్కొన్నారు. స్పందన కార్యక్రమాన్ని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంతో పాటు అన్ని సచివాలయాల్లో నిర్వహించారు. ఇందులో 8 అర్జీలు అందినట్లు తెలిపారు. ఎంపీడీఓ సాయి మనోహర్, ఏపీఓ ఆదెప్ప, ఏపీఎం సుదర్శన్‌రాజు, ఇంజనీర్ రమణయ్య, తదితరులున్నారు.

వార్షిక ప్రణాళిక రూపొందించాలి

కనగానపల్లి: సమగ్ర శిక్ష పథకం ద్వారా పాఠశాలల్లో చేపట్టే కార్యక్రమాలపై 2023– 24 వార్షిక ప్రణాళికను రూపొందించాలని ఎంఐఎస్ రామన్న ప్రధానోపాధ్యాయులకు సూచించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరంలో చేపట్టే వార్షిక కార్యాచరణ రూప కల్పనపై ఎంఈఓ కార్యాలయంలో సోమవారం శిక్షణ ఇచ్చారు.

కందిలో పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి: మండలంలోని మాల్యవంతం, కాటమకుంట, పోట్లమర్రి గ్రామాల్లో సోమవారం కందిలో పంటకోత ప్రయోగాలను నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి ఓబిరెడ్డి, ఏఈఓ వీరాంజనేయులు, మీఎస్ఏ లావణ్యలత, వీఏఏ చిగిచెర్ల నాగార్జున, వీఎస్ఏ ముత్యాలప్ప, ఎస్‌బీఐ ఇన్సూరెన్స్ జిల్లా కో ఆర్డినేటర్ షర్ఫుద్దీన్, తదితరులున్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లోనే కాన్పులు సురక్షితం

ఎన్పీకుంట: తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించడంతో పాటు సురక్షిత కాన్పులు చేస్తున్నట్లు మండల వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఆసియా తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.13 హైరిస్క్ కేసులను గుర్తించామని, 12 మంది గర్భిణులను స్కానింగ్‌కు రెఫర్ చేశామని వైద్యాధికారిణి తెలిపారు. రక్తహీనత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ శాంతమ్మ, సూపర్‌వైజర్ గురుదేవి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతికకు నాట్య మయూరి అవార్డు



అవార్డు అందుకుంటున్న గీతిక నాగసాయి

కదిరి అర్బన్: మండల పరిధిలోని ఎరుకులవాండ్లపల్లి హరీష్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గీతిక నాగసాయి అనే విద్యార్థికి నాట్య మయూరి అవార్డు అందించారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో ఈనెల 6,7,8వ తేదీల్లో జరిగిన 38వ జాతీయ స్థాయి నవరస శాస్త్రీయ, జానపద, సంగీత నాట్య కళా రూపాల పోటీల్లో గీతిక నాగసాయి పాల్గొంది. ప్రతిభ చాటి రెండో స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా గీతిక కళానిలయం వ్యవస్థాపకుడు రాజమోహన్‌రావ్ ఆమెకు నాట్య మయూరి అవార్డు అందించి సత్కరించారు. ఈ విషయంపై పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్ కిరణ్ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపిక

ధర్మవరం: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థిని ఎంపికైందని జీవనజ్యోతి పాఠశాల హెచ్‌ఎం సిస్టర్ జాన్సియా తెలిపారు. స్థానిక జీవనజ్యోతి పాఠశాలలో సోమవారం విద్యార్థిని అభినందించారు. డిసెంబర్ 30న పాల్తూరు జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాలలో 8వతరగతి చదువుతున్న విద్యార్థిని సాయిభవిత అండర్–14 విభాగంలో రాష్ట్రస్థాయి హాకీ జట్టుకు ఎంపికైందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

స్పోర్ట్స్ మీట్‌లో సత్తా

ధర్మవరం: రీజినల్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించారని ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అనంతపురంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 5,6,7 తేదీల్లో నిర్వహించిన రీజినల్ స్పోర్ట్స్ మీట్‌లో ధర్మవరం కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. ఏకాంతనాయక్ 100 మీటర్లు, 400 మీటర్లు పరుగు పందెంలో, ఆసిఫ్ జావెలిన్‌త్రోలో బంగారు పతకాలు సాధించారన్నారు. బాల్ బాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్‌లో ఆసిఫ్ హుసేన్ టీం, వినేష్ టీం విజేతలుగా నిలిచారన్నారు. విజేతలకు పతకాలతోపాటు ప్రశంసా పత్రాలు అందించామని పీడీ రాజేష్ తెలిపారు.

సన్మానం

నల్లమాడ: వైఎస్సార్ సీపీ నల్లమాడ పట్టణ కన్వీనర్‌గా కదిరిసాని వేణుగోపాల్ గౌడ్‌ను ఇటీవల నియమించిన విషయం విదితమే. సోమవారం పలువురు నాయకులు, కార్యకర్తలు వేణుగోపాల్ గౌడ్‌ను పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ కన్వీనర్‌గా తనను ఎంపిక చేసిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికి, సహకరించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.